క్లుప్తంగా

ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా సుందర్



గార్ల: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా గార్ల మండల వాసి బాపనపల్లి సుందర్‌ను నియమిస్తూ శుక్రవారం జిల్లా చైర్మన్ గొల్లపల్లి రజినీకాంత్, డీసీసీ అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

చేపపిల్లల పంపిణీ

కేసముద్రం: మండలంలో 16 గ్రామాలకు చెందిన మత్స్యశాఖ సొసైటీలకు గాను శుక్రవారం 13.33లక్షల చేపపిల్లలను మత్స్యశాఖ జిల్లా అధికారి ఏ.నాగమణి, సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంఘం డైరెక్టర్ లింగాల పిచ్చయ్య, ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షుడు దుండి మధుకర్, డైరెక్టర్ జలక వీరయ్య, రమణ, చంద్రమూర్తి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

గార్ల: ఆటోలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటోలకు జరిమానా విధించడం తోపాటు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని గార్లబయ్యారం సీఐ బాబూరావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘం భవనంలో ప్రమాదాలను అరికట్టేందుకు ఆటో, ట్రాలీఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, సిబ్బంది శ్యామ్, శ్రీను, మంగీలాల్ పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రం తనిఖీ

దంతాలపల్లి: టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా ఆరోగ్య శాఖ ఉప అధికారి మురళీధర్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యుడు చైతన్య, సీహెచ్ఓ బాలాజీ, టీబీ నోడల్ పర్సన్ చలపతిరావు పాల్గొన్నారు.

మెరుగైన సేవలతో గుర్తింపు

గార్ల: విధుల్లో అంకితభావం, మెరుగైన సేవలతో ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటరాములు అన్నారు. గార్ల సీహెచ్‌సీలో పనిచేసి బదిలీపై వెళ్తున్న వైద్యులు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేష్, డాక్టర్ వినీల్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సూర్యకుమారి లను సత్కరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అంబరీషా, జిల్లా ఆర్ఎంఓ వైదేహి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సన్మానం

బయ్యారం/మహబూబాబాద్ రూరల్: ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బావుసింగ్, రామసహాయం శ్రీధర్‌రెడ్డిని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

అధికారికంగా నిర్వహించాలి

కురవి: వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, డోర్నకల్ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఈనెల 11న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, నాయకులు సమ్మయ్య, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా ఉట్ల ఉత్సవం

మహబూబాబాద్ రూరల్/గూడూరు : జిల్లా కేంద్రంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఎదుట శుక్రవారం రాత్రి ఉట్ల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఉట్ల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

గార్ల: అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం కొత్తపోచారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపోచారం గ్రామానికి చెందిన మట్ట ఎల్లయ్య(40) గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈక్రమంలో ఇంట్లో ఉరివేసుకోగా.. స్థానికులు గుర్తించి గార్ల సీహెచ్‌సీకి తీసుకెళ్లగా మృతిచెందినట్లు డాక్టర్ హనుమంతరావు నిర్ధారించారు. పోస్టుమార్టం నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించడంతో పోలీసులు వెను తిరిగినట్లు తెలిసింది.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

బయ్యారం: బీజేపీ పెంచిపోషిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా విప్లవశ్రేణులు పోరాడాలని న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. బయ్యారంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి రాజకీయ శిక్షణాతరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గౌని ఐలయ్య, వెంకటయ్య, నర్సక్క, దేవేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో 36 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను శుక్రవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రతి పేద కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ అందరిని ఆదుకుంటున్న గొప్ప మనసున్న మహారాజు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల కుమారివెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

నెహ్రూసెంటర్: సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ.. వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన 50మంది నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, పార్టీలో చేరిన ప్రతి నాయకుడిని, కార్యకర్తను కాపాడుకుంటానని తెలిపారు.



నెహ్రూసెంటర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి

బయ్యారం: ఇల్లందు నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. మండలంలోని కొత్తపేట, సింగారం, నామాలపాడు, కాచనపల్లి పంచాయతీల్లో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన ఇల్లందు నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుంచానన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ హరిసింగ్, ఎంపీపీ మౌనిక, వైస్‌ఎంపీపీ గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సర్పంచులు మమత, కోటి, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

దాడులకు పాల్పడిన వారిని శిక్షించాలి



మహబూబాబాద్ అర్బన్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్/కురవి: జిల్లా కేంద్రంలోని మదర్‌థెరిస్సా సెంటర్‌లో సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన సందర్భంగా శుక్రవారం ఏబీవీపీల నాయకుల దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి కుమార్ మాట్లాడుతూ.. దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్, డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు నాయకులు వీరబాబు, కొలిపాక వీరేందర్, తరుణ్, నవీన్, మురళీ, వాసు, గని, గణేష్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మోసాలను గుర్తించండి

గూడూరు: రెండు దఫాలుగా బీఆర్ఎస్ అధికనేత కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలను గుర్తించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బీజేపీ.. ఇంటింటికీ హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాదయాత్ర శుక్రవారం రెండోవ రోజు పలు గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా తండాలలో నెలకొన్న సమస్యలు గిరిజనులు హుస్సేన్‌నాయక్‌కు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలన్ని పార్టీ కార్యకర్తలకే వర్తిస్తున్నాయని ఎద్దేవ చేశారు. మానుకోట గడ్డపై బీజేపీ జెండా ఎగురవేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌గౌడ్, సురేందర్, శ్రీశైలం, రాజు, వెంకన్న, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

కాళోజీకి నివాళి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నూకల రామచందర్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు, అధ్యాపకులు కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మమత, యుగంధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజూశ్రీ, షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మహర్దశ

చిన్నగూడూరు: సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల్లో, తండాల్లో రోడ్లకు మహర్దశ లభిస్తుందని ఎమ్మెల్సీ రవీందర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని విస్సంపల్లిలో ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విస్సంపల్లి నుంచి జమ్మికుంట తండాకు రూ. 2 కోట్ల 50లక్షలతో బీటీ రోడ్డు మంజూరైందని తెలిపారు. జమ్మికుంట తండాలో ఎమ్మెల్సీ కోటా నుంచి రూ.10 లక్షలతో ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని హనుమంతుని గడ్డ అంబేడ్కర్ కమిటీ హాల్‌లో పోషణ అభియాన్‌లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, మహిళలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, డాక్టర్ దీపిక, ఏఎన్ఎంలు ఉమారాణి, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు భారతి, అంజలి, ఉమా, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

గార్ల: గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తాడని ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.ఎల్లమ్మ సూచించారు. పోషకాహార వారోత్సవాలను పురస్కరించుకొని ముల్కనూరు సెక్టారులో ఆమె సామూహిక సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ జానకిరాణి, సూపర్‌వైజర్ సంపూర్ణ, వార్డు సభ్యురాలు అలివేలు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసనం, సీమంతాల కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, డాక్టర్ దీపిక, ఏఎన్ఎంలు ఉమారాణి, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని పొనుగోడు, అయోధ్యపురం, జగన్నాయకులగూడెం, మచ్చెర్ల అంగన్‌వాడీ కేంద్రాలలో మాసోత్సవాలను నిర్వహించారు.

చిన్నగూడూరు: మండలంలోని చిన్నగూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు, ఉగ్గంపల్లి, కూతల తండా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సామూహిక సీమంతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, సూపర్‌వైజర్ కవిత, సర్పంచ్ బీసు పూలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ వీరన్న

డోర్నకల్: కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న షాదీఖానా భవనం చుట్టూ రూ.20లక్షలతో ఏర్పాటు చేస్తున్న ప్రహరీ నిర్మాణ పనులకు చైర్మన్ వీరన్న శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు పర్వీన్ సుల్తానా, సురేందర్‌జైన్, పోటు జనార్దన్, బోడ అమలా హరిలాల్, కోఆప్షన్ సభ్యులు అజత్ మియా, రాంభద్రం, నాయకులు పాల్గొన్నారు.

'కేంద్ర, రాష్ట్ర పాలకులను నిలదీయాలి'

గూడూరు: భవిష్యత్ యువతరానికి దిశ, దశ చూపాల్సిన కేంద్ర, రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీలను విస్మరించారని, నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని గోవిందాపురంలో శుక్రవారం కందాల రంగయ్య, బత్తుల ధనుంజయ్య అధ్యక్షతన పీవైఎల్ డివిజన్ ప్రథమ మహాసభ జరిగింది. ఈనెల 17న కేసముద్రంలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, శ్రీను, గంగరాజు, రాంప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాకయ్య

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబాబాద్ రూరల్: కేశ్యతండాలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని వీఎస్.లక్ష్మీపురం జీపీ పరిధిలోని కేశ్య తండాకు బీటీ రోడ్డు మంజూరైన నేపథ్యంలో శుక్రవారం తండాలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్, నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో పాలాభిషేకం చేశారు.

మరిపెడ రూరల్: ఉమ్మడి తాళ్లఊకల్ గ్రామానికి నాలుగు గ్రామ పంచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి కృషి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్ర పటాలకు మరిపెడ పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిశేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచులు మల్సూర్, వెంకన్న, కిష్టయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ లో సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చిత్రపటాలకు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, వార్డు సభ్యుడు తుంపిళ్ల వెంకన్న పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

డోర్నకల్: తోడేళ్లగూడెంలో ఆలయ అభివృద్ధి రూ.50లక్షల మంజూరు కావడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తొడేళ్లగూడెం సర్పంచ్ అంజయ్య ఉపసర్పంచ్ పవన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మన్మదరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్టల కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు లాల్‌మియా పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

మహబూబాబాద్ రూరల్ : ప్రజలందరి ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసీ విభాగం చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో హైదరాబాదులో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఉద్యమ శంఖారావం హైదరాబాద్ నుంచే ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 17న జరిగే బహిరంగ సభకు సోనియాగాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బోడ రవినాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట నాయక్, జిన్నారెడ్డి పద్మజ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సురక్షితం

మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్ పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని మానుకోట జిల్లా డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలో ఐదోవార్డు అనంతారంలో వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరికలు నిర్వహించారు. నాయకులు డాక్టర్ మురళి నాయక్, ఉమ, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై ధరల భారం

నెహ్రూసెంటర్/నెల్లికుదురు: కేంద్ర, రాష్ట్ర పాలకుల అనాలోచిత విధానాలతో పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారం పడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, నెల్లికుదురు మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ అన్నారు. పెరుగుతున్న ధరలను నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, నాయకులు గణేష్, సురేష్, సైదులు, ఎల్లయ్య, దస్తగిరి, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయాలి

తొర్రూరు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభలను గ్రామాల్లో నిర్వహించి జయప్రదం చేయాలని రజక సంఘం జిల్లా కార్యదర్శి సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రామలింగం, వెంకటేష్, సోమయ్య, శేఖర్, మధు పాల్గొన్నారు.

టై, బెల్టుల అందజేత

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల ఎంపీయూపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సమితి అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి, హెచ్ఎం శ్రీకళ పాల్గొన్నారు.

నల్లబెల్లం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని చిలుకొయ్యలపాడు గ్రామ శివారులో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 17 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బందం ఉపేందర్ రావు శుక్రవారం తెలిపారు. నరసరావుపేటకు చెందిన సయ్యద్‌ను పట్టుకోగా కొందరు పారిపోయినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దరఖాస్తు

డోర్నకల్: డోర్నకల్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ మదన్‌లాల్ శుక్రవారం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నాడు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపూడి, పుర్షోత్తమాయగూడెం గ్రామాల మీదుగా విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు డిమాండ్ చేశారు. ఈమేరకు మహబూబాబాద్ బస్ డిపో మేనేజర్ విజయ్‌కుమార్‌ను కలిసి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

మరిపెడ రూరల్: మండలంలోని నీలికుర్తి గ్రామానికి చెందిన అనపర్తి వీరన్న గురువారం సాయంత్రం గేదెను మేత కోసం ఊరి బయటకు తీసుకెళ్లాడు. అక్కడ గడ్డిమేస్తుండగా విద్యుత్ ఎర్త్‌వైర్‌కు తగిలింది. గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వీరన్న కోరాడు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన బుడిగె సతీష్‌గౌడ్ స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి శుక్రవారం రూ. 20 వేల చెక్కును హెచ్ఎం మల్లయ్యకు అందించాడు. కార్యక్రమంలో సర్పంచ్ యాకయ్య పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

నెల్లికుదురు: మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హసీల్దార్ రాజు స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం..

పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని కాంగ్రెస్ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బంగారు చెలిమి తండాకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, మురళి, వేణు పాల్గొన్నారు.

మంత్రికి వినతి

మరిపెడ రూరల్: భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్లు పంపిణీ చేయాలని సీఐటీయూ మండల నాయకులు మంత్రి మల్లారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు రాములు, ఉప్పలయ్య రాంబాబు పాల్గొన్నారు.

వరలక్ష్మీవ్రత పూజలు

నెహ్రూసెంటర్: ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, సీతామహాలక్ష్మీ దంపతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం నిర్వహించి పూజలు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గూడూరు: మండలంలోని మట్టెవాడ శివారు కొంగరగిద్దలో శుక్రవారం జెడ్పీ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ఈసం సంధ్యారాణి, జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం ప్రారంభించారు. జయమ్మ, కమలమ్మ, వెంకన్న పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

దంతాలపల్లి: మండలంలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎస్సై రమేష్‌బాబుకు అంగన్‌వాడీ టీచర్లు సమ్మె నోటీసు అందజేశారు.

ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

దంతాలపల్లి: జెడ్పీటీసీ సంగీత ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు దంతాలపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సంగీత అభివృద్ధి చేస్తున్న నాయకుడిని విమర్శించడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నరేష్, సర్పంచ్ నాగయ్య, అఖిల్, పర్శరాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

అక్షరాస్యత దినోత్సవం

డోర్నకల్/కురవి: అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సరిత, ఉపాధ్యాయులు భారతి, మౌనిక, వసంత, సరిత, చిన్నం ప్రదీప్‌కుమార్, తాతారావు పాల్గొన్నారు.

టేకు దుంగలు స్వాధీనం

కేసముద్రం: కేసముద్రం-తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య 425/26 కిలోమీటర్ వద్ద రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న టేకుచెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి అపహరించిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం సంఘటన స్థలాన్ని అధికారులు సందర్శించి, 12 టేకు చెట్ల దుంగలను గుర్తుతెలియని వ్యక్తులు పడేసినట్లుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌పీఎఫ్ సీఐ కృష్ణ తెలిపారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

కొత్తగూడ: భద్రాద్రికొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు అప్రమత్తమైన కొత్తగూడ పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు.

కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షుడిగా సంపత్



కేసముద్రం: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా కేసముద్రం విలేజ్‌కి చెందిన చిట్ల సంపత్ ఎన్నికైనట్లు పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం..

మరిపెడ రూరల్: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అనుచరుడు, బీఆర్ఎస్ నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుగులోతు వెంకన్న, పాంబండ సర్పంచ్ భూక్య మల్సూర్ శుక్రవారం తెలిపారు. సమావేశంలో వెంకంపాడు సర్పంచ్ తప్పెట్ల ఉప్పమ్మ ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకుల కృష్ణయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షుడు పోతగాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

11న ఎస్‌జీఎఫ్ఐ క్రీడా ఎంపికలు

కురవి: ఈనెల 11వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కురవి, సీరోలు మండలాలకు చెందిన క్రీడాకారులకు ఎంపిక పోటీలు కురవి హైస్కూల్ మైదానంలో నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓ.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

తొర్రూరు రూరల్: మండలంలోని పెద్దమంగ్యా తండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ జాటోతు శారద ఆధ్వర్యంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య క్రీడాసామగ్రి, నోటుపుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సింగరాపు కుమార్, పీఆర్ ఏఈ యుగేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ టీకునాయక్, హెచ్ఎం మాలతి పాల్గొన్నారు.

'వల్మిడి'ని రాజకీయం చేయొద్దు

తొర్రూరు: పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో నూతనంగా శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపనను కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీరెడ్డి రాజకీయం చేయడం తగదని డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చరిత్ర కలిగిన పురాతనమైన, శిథిలావస్థలో ఉన్న రామచంద్రస్వామి దేవాలయాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చేలా మంత్రి ఎర్రబెలి దయాకర్‌రావు కృషి చేశారన్నారు. ఆలయం వద్ద భారీస్థాయిలో ఉన్న ధ్వజస్తంభాన్ని క్రేన్‌సాయతో నిలబెడుతుండగా దురదృష్టవశాత్తు క్రేన్‌కు దిగించిన బెల్ట్‌లు తెగిపోయి ధ్వజస్తంభం కిందపడి విరిగిందన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన విషయంపై అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, నలమాల ప్రమోద్‌గౌడ్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, జలీల్, సురేష్ పాల్గొన్నారు.

గ్రామగ్రామాన నిర్వహించాలి

కేసముద్రం: ప్రపంచ వ్యాప్తంగా పీడిత ప్రజలు తమ విముక్తి కోసం పోరాడుతున్న కమ్యూనిజం సిద్ధాంతానికి నూతన జోడింపులు చేసిన మావో సేటుంగ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి శుక్రవారం తెలిపారు. పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు రంగయ్య, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

నేత్రదాన పక్షోత్సవాల ర్యాలీ

కురవి: నేత్రదానంతో మరొకొందరికి చూపు లభిస్తుందని మెడికల్ అధికారి నిఖిల అన్నారు. శుక్రవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ర్యాలీ నిర్వహించారు.